# రాజధాని నగరం నిర్మాణంపై స్వల్ప వ్యవధి చర్చకు సంబంధించిన వివరణ

1. భూ సేకరణ, ప్రణాళిక

- రాజధాని నగరంలో 217.23 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంతో 25 గ్రామాలు, 29 జనావాసాలను కలిగివుంది.
- 28,518 మంది రైతుల నుండి దాదాపు 34,385 ఎకరాల భూమిని సమీకరించడమయింది.
- 2016, ఫిబ్రవరి 23వ తేదీన రాజధాని నగరం కోసం బృహత్తర ప్రణాళికను ప్రకటించడమయింది.
- 64,710 ఫ్లాట్లను తిరిగి ఇచ్చి వేయడం జరిగింది, ఇందులో 39,299 ఫ్లాట్లు రిజిస్టరు చేయబడ్డాయి.
- ఇప్పటి వరకు, 5 సంవత్సరాల కోసం అన్యూటీగా రూ.790.13 కోట్లను చెల్లించడమయింది మరియు భూమిలేని నిరుపేదలకు కుటుంబ పింఛనుగా రూ.286.45 కోట్లను చెల్లించడమయింది.

2. పనులు

- పనుల ప్రస్తుత స్థితి ఈ క్రింది విధంగా ఉంది :

| | కేటగిరి | ప్రాజెక్టుల సంఖ్య | కాంట్రాక్టు విలువ (రూ. కోట్లలో) | వ్యయం (కోట్లలో) | భౌతిక పురోగతి శాతం |
|---|---|---|---|---|---|
| | వరద నిర్వహణ పనులతో పాటుగా ట్రంక్ ఇన్ ఫ్రా పనులు (320 కి.మీ రోడ్లు, సంబంధిత వినియోగాలు – నీరు, వరద నీరు, మురుగుపారుదల, | 27 | 17372 | 2761 | దాదాపు 14 % |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | విద్యుత్తు, ఐసిటి) | | | | |
| | లేఅవుట్లలో ఎల్‌పిఎస్ మౌలిక సదుపాయాలు (42,156 ఎకరాలు *) | 14 | 14942 | 449 | దాదాపు 2.66% |
| | ఎజిసి – ప్రభుత్వ భవనాలు (10 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ స్థలం, 9.4 మిలియన్ చదరపు అడుగుల నైవాసిక స్థలం) | 11 | 7510 | 1695 | దాదాపు 17.30% |
| | ఎజిసి – మౌలిక సదుపాయాలు (1571 ఎకరాలు) మరియు బిఆర్‌టిఎస్ | 2 | 1318 | 34 | దాదాపు 2.67% |
| | ఉప మొత్తం | 54 | 41,142 | 4,939 | |
| | ఐజిసి, సచివాలయ పనులు, జ్యూడిషియల్ కాంప్లెక్స్, ఎపిసిఆర్‌డిఎ ప్రాజెక్టు కార్యాలయం, ఆధారిత మౌలిక సదుపాయాలు వంటి ఇతర పనులు | 8 | 1028 | 736 | ప్రాజెక్టు కార్యాలయ (~36%) జ్యూడిషియల్ కాంప్లెక్స్ (~78%) మినహాయించి పూర్తి చేయడం జరిగింది |
| | వెరశి మొత్తం | 62 | 42,170 | 5,674 | |

3. **ప్రాజెక్టు ఫైనాన్సింగ్ :**

- హడ్కో నుండి రూ.1275 కోట్లు, బ్యాంకుల కన్సార్టియం నుండి రూ.2060 కోట్లు, అమరావతి బాండ్స్ నుండి రూ.2000 కోట్లు అంటే, రూ.5335 కోట్ల మొత్తాన్ని రుణాల రూపంలో సమీకరించడమయింది. అంతేగాక, 2014, ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా రూ.1500 కోట్ల గ్రాంటును కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది.

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిధులను సేకరించడానికి పూచీని ఇచ్చింది. ఎల్‌పిఎస్ పార్టిసిపెంట్లకు మరియు భూమిలేని నిరుపేద కుటుంబాలకు అన్యూటీలను మరియు పింఛన్లను చెల్లించింది.

4. భూ కేటాయింపులు :

* ప్రభుత్వ, ప్రైవేటు, ఆధ్యాత్మిక, క్రీడా, విద్యా సంస్థలతో కలుపుకొని 130 సంస్థలకు 1293 ఎకరాలను ప్రభుత్వం కేటాయించడమయింది.
* ప్రభుత్వ పిఎస్‌యులకు రూ.4 కోట్లు, హోటళ్లకు రూ.1.5 కోట్లు, కేంద్ర ప్రభుత్వ శాఖలకు రూ.1 కోటి, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు రూ.50 లక్షలు, ఆధ్యాత్మిక సంస్థలకు రూ.10 లక్షల వరకూ వేర్వేరు సంస్థలకు వేర్వేరు ధరలకు భూమిని కేటాయించడమయింది.
* సింగపూర్ కన్సార్టియంతో భాగస్వామ్య పద్ధతిలో 1691 ఎకరాలలో స్టార్టప్ ఏరియా అభివృద్ధి ప్రాజెక్టు పురోగతి లేనందున పరస్పర సమ్మతి పద్ధతిపై నిలిపివేయడమయింది మరియు వర్తించే చట్టాల ప్రకారం ఎడిపి (అమరావతి అభివృద్ధి ప్రాజెక్టు) మూసివేసే ప్రక్రియ పురోగతిలో ఉంది.

5. పనులపై నిపుణుల కమిటీ :

ఇంజనీరింగ్ శాఖలో పనులు / ప్రాజెక్టుల యొక్క అమలు మరియు ప్రారంభించే కార్య విధానాన్ని పరిశీలించి, సమీక్షించడానికి ప్రభుత్వం 14-06-2019 తేదీగల జల వనరుల (సంస్కరణలు) శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం.295 ద్వారా నిపుణుల కమిటీని నియమించడమయింది.

6. అభివృద్ధి ప్రణాళికపై నిపుణుల కమిటీ :

ఇప్పటి వరకూ ప్రారంభించిన అభివృద్ధి ప్రణాళికల సమీక్షను చేపట్టడానికి మరియు రాజధానితో పాటు మొత్తం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం సమగ్ర అభివృద్ధి వ్యూహాలను సూచించడానికి, తదుపరి చర్యలు తీసుకోవడానికి కమిటీ మొదటి సమావేశ తేదీ నుండి ఆరు వారాలలోగా తన నివేదికను సమర్పించాలని కోరుతూ ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 13-09-2019 తేదీ గల పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (సిఆర్‌డిఏ.2) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.585 ను జారీ చేయడమయింది.

**బి. సత్యనారాయణ**

**పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి**